పచ్చని పల్లెల్లో చిచ్చుపెడుతున్న డ్రగ్స్

మాట్లాడుతున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

మిరుదొడ్డి, డిసెంబర్ 22: పచ్చని పల్లెల్లో డ్రగ్స్ చిచ్చుపెడుతున్నదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, రన్ ఫర్ యాంటీ డ్రగ్స్ వ్యవస్థాపక చైర్మన్ తోట కమలాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మిరుదొడ్డి టౌన్‌లో 5కే రన్ ముగింపులో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ఆయన హాజరై మాట్లాడారు. గ్రామాల్లోని యువత మత్తు పదార్థాలు సేవించకుండా వివిధ రంగాల్లో రాణించాలని కోరారు. గ్రామాల్లో ఎక్కడైనా డ్రగ్స్ ఆనవాళ్లు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బొంపల్లి మనోహర్‌రావు, వివిధ పార్టీ మండల అధ్యక్షులు అంజిరెడ్డి, దేవ రాజు, రాజేశం, టెలికం బోర్డు సభ్యుడు మల్లేశం, మాజీ సర్పంచ్‌లు బాల్‌రాజు, బాల్న ర్సయ్య, మాజీ వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, మాజీ ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ భాస్కరాచారి, ఆయా పార్టీల నాయకులు లింగం, ఐలయ్య, కనుకరెడ్డి, కిష్టయ్య, బైరయ్య, అహ్మద్ పాల్గొన్నారు

గృహప్రవేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు

రాయపోల్, డిసెంబర్ 22: మండలంలోని తిమ్మక్కపల్లిలో అదివారం జరిగిన రాయపోల్ మాజీ జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి నూతన గృహ ప్రవేశానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్, రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్లు బురుగుపల్లి ప్రతాప్ రెడ్డి, డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు మనోహర రావు, కత్తి కార్తిక, మాదాసు శ్రీనివాస్, తోట కమలాకర్‌రెడ్డి, పంగ మల్లేశం, రాజమౌళి, ఇప్ప దయాకర్, రాజిరెడ్డి, ఉమ్మడి మండల సొసైటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ దారా సత్యనారాయణ, మాజీ కో ఆప్షన్ సభ్యుడు పర్వేజ్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు గల్వా దయాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు నర్ర రాజేందర్, స్టీవెన్‌రెడ్డి, వివిధ మండలాలకు చెందిన మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు హాజరయ్యారు.

మాజీ జడ్పీటీసీ గృహప్రవేశానికి హాజరైన యాదవరెడ్డి, ఫరూఖ్ హుస్సేన్, కత్తి కార్తిక తదితరులు

బీఆర్ఎస్ నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ

చేర్యాల, డిసెంబర్ 22: మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు తాండ్ర నవీన్‌రెడ్డి తండ్రి దామోదర్‌రెడ్డి ఆదివారం గుండెపోటుతో మృతిచెందడంతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి బాధిత కుటుంబీకులను మండలంలోని చుంచనకోట గ్రామంలో పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి భౌతికకాయంపై ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దామోదర్‌రెడ్డి మృతికి కారణాలను అడిగి తెలుసుకొని పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, మాజీ ఎంపీపీలు మేడిశెట్టి శ్రీధర్, వుల్లంపల్లి కరుణాకర్, ఏఎంసీ మాజీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, మాజీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, ముస్త్యాల బాల్‌నర్సయ్య, యూత్ ఇన్‌చార్జి శివగారి అంజయ్య, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలుయాదవ్ ఉన్నారు.

నవీన్‌రెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

గజ్వేల్, డిసెంబర్ 22: నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాల చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి ఆదివారం గజ్వేల్‌లోని ఆయన కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. రాయపోల్ మండలం ఇందుప్రియాల్ ఎంపీటీసీ మల్లేశానికి రూ. 64వేలు, బుర్ర నాగమణికి రూ. 55వేలు, చిరాల సంధ్యకు రూ.7500ల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఖర్చుతో కూడుకున్న వైద్యానికి ఆర్థిక సాయం అందించి బాసటగా నిలిచే గొప్ప కార్యక్రమం సీఎంఆర్ఎఫ్ పథకం అన్నారు. కార్యక్రమంలో నాయకులు రాములు, జిన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

అసత్య పునాదులతో గద్దెనెక్కిన రేవంత్ సర్కార్

- ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, డిసెంబర్ 22: అసత్య పునాదులతో గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని ఆర్థికంగా బలహీనపర్చడమే కాకుండా రాష్ట్ర రైతాంగానికి సకాలంలో పెట్టుబడి సాయం అందించలేక పోయారన్నారు. ఇప్పటి వరకు రైతు భరోసాను రైతుల ఖాతాలో జమ చేయకపోగా ప్రభుత్వం రైతుల నడ్డి విరుస్తుందన్నారు. రాష్ట్ర రైతాంగానికి పంట రుణమాఫీని అమలు చేయడం చేతకాక పంగనామాలు పెట్టిందన్నారు. ఆదానీ లాంటి దేశ అవినీతిపరులకు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. ప్రశ్నించే గొంతులను నొక్కుతూ అక్రమంగా కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర అస్తిత్వం, గౌరవాన్ని ఢిల్లీ నేతలకు తాకట్టుపెడుతూ పరిపాలనసాధ్యం కాక ప్రణాళికలు రూపొందించడంలో విఫలమయ్యారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధనికరాష్ట్రంగా ఉన్న తెలంగాణను బీద రాష్ట్రంగా మార్చిన ఘనత రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వరిధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, ఇప్పటి వరకు రూ.500 బోనస్ ఇవ్వలేదని ప్రభుత్వంపై మండిపడారు. పత్తి కొనుగోలు కేంద్రాలను నామమాత్రంగా ప్రారంభించి ఎత్తివేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

గజ్వేల్, డిసెంబర్ 22: అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్‌షాను మంత్రివర్గం నుంచి తొలిగించాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని అనంతరావుపల్లి చౌరస్తాలో అమిత్‌షా దిష్టి బొమ్మను దహనం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వ్యంగంగా మాట్లాడిన అమిత్‌షాపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో కొప్పు రవి, దాసరి రాజు, రజినీకాంత్, మల్లేశం, కపిల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

మద్దూరు పీఎస్‌కు కొత్త కానిస్టేబుళ్లు

మద్దూరు (ధూళిమిట్ట), డిసెంబర్ 22: మద్దూరు పోలీస్ స్టేషన్‌లో ఏడుగురు కొత్త కానిస్టేబుళ్లు విధుల్లో చేరినట్లు ఎస్సై షేక్ మహబూబ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల కానిస్టేబుల్ శిక్షణ పూర్తిచేసుకొని విధుల్లో చేరిన కానిస్టేబుళ్లను ఎస్సై ప్రత్యేకంగా అభినందించారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన కానిస్టేబుళ్లు నిబద్ధతతో పనిచేసి, మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. కొంత కాలంగా పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది కొరత వల్ల కేసుల విషయంలో కొంత జాప్యం జరిగింది. కొత్త కానిస్టేబుళ్ల రాకతో ఆసమస్య తీరిందని పలువురు భావిస్తున్నారు.

ఉద్యోగులకు ఇచ్చే పెన్షన్ భిక్ష కాదు

చేర్యాలలో అఖిల భారత పెన్షన్ డే నిర్వహిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

చేర్యాల, డిసెంబర్ 22: స్వర్గీయ డీఎస్ నకారా అవిశ్రాంత పోరాటం, కృషి ఫలితంగా పెన్షనర్లకు సౌకర్యాలు కల్పించబడ్డాయని, రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చే పెన్షన్ భిక్ష కాదని, హక్కు అని రిటైర్డ్ జిల్లా ట్రెజరీ అధికారి నాగపురి బాలరాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో అఖిల భారత పెన్షనర్స్ డే ఆదివారరం పట్టణంలో మండల అధ్యక్షుడు కర్రెడ్ల రఘుపతిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన రిటైర్డ్ డీటీవో నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత బిడ్డగా పెన్షనర్ల సంఘం అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా సీనియర్ పెన్షనర్లను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో ఆర్.కిష్టయ్య, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ఏ.రాజిరెడ్డి, మంద మల్లారెడ్డి, సబ్‌ట్రెజరీ ఇన్‌చార్జీ అరుణ్ కుమార్, నారాయణ, రాజమల్లయ్య, వెంకటాద్రి, గాలయ్య, సాయిలు, పద్మ, గందె నర్సింహులు, వెంకట్రాములు, రామదాసు, మల్లయ్య, నారాయణరెడ్డి, కనకయ్య, యాదయ్య పాల్గొన్నారు.

పేదింటి వధువుకు పుస్తెమట్టెలు అందజేత

కొమురవెల్లి, డిసెంబర్ 22: మండలంలోని గురువన్నపేటలో నిరుపేద కుటుంబానికి చెందిన బండారి లచ్చవ్వ-లచ్చయ్య దంపతుల కుమార్తె వివాహం ఆదివారం గురువన్నపేట శివారులోని ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివాహానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి హాజరై వధువు భాగ్యకు పుస్తెమట్టెలు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బుడిగె గురువయ్యగౌడ్, మకలి కనకయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు బచ్చల పరశురాములు, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ బుడిగె రమేశ్‌గౌడ్, కొయ్యడ రాజుగౌడ్, బుడిగె రమేశ్‌గౌడ్, రమణబోయిన దర్శన్, ఉప్పరి సతీశ్, మకిలి నవీన్, మధ్యబోయిన సాయి, కీసరి పవన్ పాల్గొన్నారు.


వధువుకు పుస్తెమట్టెలు అందజేస్తున్న బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చేర్యాల: ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, డిసెంబర్ 22: మండలంలోని చుంచనకోట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కమలాకర్ తండ్రి చిర్ల కనకయ్య ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. ఆదివారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బీఆర్ఎస్ కార్యకర్త కమలాకర్‌ను పరామర్శించి సంతాపం వ్యక్తం చేయడంతో పాటు ఆయన తండ్రి మృతికి కారణాలు తెలుసుకున్నారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని బరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకటించిన రూ.5 వేలను బీఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, మాజీ ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్, ఏఎంసీ మాజీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, మాజీ ఎంపీటీసీ వడ్ల కొండ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సూటిపల్లి బుచ్చిరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు ఆకుల రాజేశ్‌గౌడ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఆది రాజు, నాయకులు సుబాని, కరీం, పండుగ రమేశ్, తడ్కపల్లి రాజు, పండుగ మల్లేశ్ పాల్గొన్నారు.

గజ్వేల్: ఆర్థిక సాయం అందజేస్తున్న మనం ఫౌండేషన్ సభ్యులు

ఆర్థికసాయం అందజేత

గజ్వేల్, డిసెంబర్ 22: ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమైన మండలంలోని దిలాల్‌పూర్ గ్రామానికి చెందిన సూర్యకళకు మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేసి అండగా నిలిచారు. మనం ఫౌండేషన్ అధ్యక్షుడు గౌడుగు స్వామి ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఆంజనేయులు, సత్యానారాయణచారి, రాజుగౌడ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత ఐక్యవేదిక జిల్లా నూతన కమిటీ ఎన్నిక

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 22: చేనేత ఐక్యవేదిక జిల్లా నూతన కమిటీని సిద్దిపేట మార్కండేయ దేవాలయంలో ఆదివారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేనేత కమిటీ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాజుల భగవాన్ హాజరయ్యారు.చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడిగా ముదిగొండ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా రాము,జిల్లా ప్రచార కార్యదర్శిగా బాలరాజ్, కోశాధికారిగా ప్రభాకర్,ఉపాధ్యక్షులుగా మల్లిఖార్జున్, రవితేజ, బాలకిషన్, రమేశ్,రాములు, సహాయ కార్యదర్శిగా నాగరాజు, రాజన్న, మల్లేశం, శ్రీనివాస్, శోభన్‌బాబు, కార్యదర్శులుగా భాస్కర్, పురుషోత్తం, రమేశ్, శ్రీనివాస్, ఆంజనేయులును ఎన్నుకున్నారు.

ఎన్నికైన చేనేత ఐక్యవేదిక జిల్లా నూతన కమిటీ సభ్యులు

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

కొండపాక(కుకునూరుపల్లి), డిసెంబర్ 22: ఉచిత కంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీ విజయదుర్గామాత చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ చెప్పెల హరినాథశర్మ అన్నారు. ఆదివారం కొండపాక మండలం మర్పడగ గ్రామపంచాయతీ ఆవరణలో సిద్దిపేట మమత కంటి దవాఖాన, శ్రీ విజయదుర్గామాత చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా ఉచిత కంటి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి కంటి చూపు ప్రధానమైందన్నారు. గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన డాక్టర్ మమతారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గట్టు విఠల్, మర్యాల రవీందర్, మల్లేశం, స్థానిక వైద్య సహాయకులు నర్సింహులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

తెలంగాణ ఉద్యమంలో సీపీఐది కీలక పాత్ర

వీరన్నపేటలో మాట్లాడుతున్న అందె అశోక్

చేర్యాల, డిసెంబర్ 22: దేశ స్వాతంత్ర్య సాధనలో, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో కమ్యూనిస్టుల పాత్ర ఎంతో ఉందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ తెలిపారు. ఆదివారం మండలంలోని వీరన్నపేటలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ సీపీఐ 100 సంవత్సరాల అవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. గ్రామాలు, మండల కేంద్రాల్లో అరుణ పతాకాలను ఎగురవేయాలని, ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఈరి భూమయ్య, పొన్నబోయిన మహేందర్, సిద్దిరాం భద్రయ్య, చిగుల్ల నరేశ్, జూకంటి చంద్రం, నాగరాజు, కనకయ్య, లింగం, భరత్‌కుమార్, కనకయ్య పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మిరుదొడ్డి, డిసెంబర్ 22: మిరుదొడ్డి టౌన్ 1996-97లో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,ఉపాధ్యయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొమురవెల్లి, డిసెంబర్ 22: మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని కొమురవెల్లి, ఐనాపూర్, గౌరాయపల్లి, కిష్టంపేట, రాంగసాగర్ గ్రామాల్లో సోమవారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ మధు ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరాలో భాగంగా జరిగే అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

సందడిగా కొమురవెల్లి మల్లన్న క్షేత్రం

కొమురవెల్లి ఆలయం రాజగోపురం వద్ద భక్తుల సందడి

యాక్షన్‌ఫోర్స్‌తో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న చేర్యాల సీఐ శ్రీను

చేర్యాల, డిసెంబర్ 22: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి క్షేత్రం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకొన్నారు. దాదాపు 25 వేల మంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయవర్గాలు తెలిపాయి. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతోపాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కొండపైన ఎల్లమ్మను దర్శించుకొని బోనం చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. రాతిగీరలు వద్ద ప్రదక్షిణలు, కోడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు చేశారు. మల్లన్న ఆలయ ఏఈవో బుద్ది శ్రీనివాస్, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, సూపరింటెండెంట్లు శ్రీరాములు, సురేందర్, ఆలయ సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు భక్తులకు సేవలందించారు.

మల్లన్న ఆలయ ఆవరణలో ఫ్లాగ్ మార్చ్

కొమురవెల్లి, డిసెంబర్ 22: సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశాల మేరకు కొమురవెల్లి మల్లన్న ఆలయ అవరణలో ఆదివారం చేర్యాల సీఐ శ్రీను ఆధ్వర్యంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చేర్యాల సీఐ మాట్లాడుతూ భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడం గురించి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కొమురవెల్లి ఎస్సై రాజు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కమాండెంట్ టీపీ బగేల్, ఇన్‌స్పెక్టర్లు హరిబాబు, మల్లేశ్వరరావు, ఆర్ఎంఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

తొగుట, డిసెంబర్ 22: తాగుడుకు బానిసై ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని పెద్దమాసాన్‌పల్లిలో జరిగింది. తొగుట ఎస్సై రవికాంతారావు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన.బోదాసు మల్లయ్య (59) వడ్డెర పనితో పాటు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబ సభ్యులతో కలిసి జీవనం కొనసాగిస్తున్నాడు. ఇదే క్రమంలో మద్యానికి బానిసై ఎలాంటి పని చేసేవాడుకాదు. పని చేస్తేనే గడుస్తుందని తెలిపినా వినకుండా కుటుంబీకులను వేధించేవాడు. శనివారం రాత్రి బావి వద్దకు వెళ్లి వస్తానని ఇంటి నుంచి వెళ్లాడు. ఆదివారం ఉదయం వెతుకుతున్న క్రమంలో గ్రామ శివారులో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలి మృతి

గజ్వేల్, డిసెంబర్ 22: ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం గజ్వేల్‌లో చోటుచేసుకుంది. సీఐ సైదా తెలిపిన వివరాల ప్రకారం దౌల్తాబాద్ మండలం సూరంపల్లికి చెందిన చామంతి బుచ్చవ్వ(60) కాళ్ల నొప్పులతో బాధపడుతుండగా దవాఖానలో చూపించుకొని ఇంటికి తిరిగి వెళ్తున్న క్రమంలో ఇందిరాపార్కు చౌరస్తాలో దుబ్బాక డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ రాజు అజాగ్రత్తగా బస్సు నడుపుతూ వృద్ధురాలి కాళ్లపై నుంచి వెళ్లింది. తీవ్ర గాయాలుకావడంతో వెంటనే చికిత్స కోసం ఆమెను దవాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం గాంధీ దవాఖానకు తరలించగా అక్కడ పరిస్థితి విషమించి మృతి చెందినట్లు తెలిపారు. ఈమేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆకునూరులో చోరీ

చేర్యాల, డిసెంబర్ 22: మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన గీత కార్మికుడు మంతపురి యాదయ్య ఇంట్లో చోరీ జరిగింది. హైదరాబాద్‌లో ఉన్న తన కుమారుని వద్దకు ఆయన తన కుటుంబీ కులతో కలిసి ఇంటికి, గేట్‌కు తాళం వేసి శనివారం వెళ్లాడు. గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి బీరువా తాళం తెరిచి చోరీకి పాల్పడ్డారు. నాలుగున్నర తులాల బంగారు ఆభరణాలతో పాటు 20 తులాల వెండి, రూ.10 వేల నగదు ఎత్తుకుపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ నిరేశ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి విక్రయిస్తున్న యువకుల అరెస్టు

మర్కూక్, డిసెంబర్ 22: గంజాయి తాగుతూ విక్రయిస్తున్న ఇద్దరు యువకులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మర్కూక్ ఎస్సై దామోదర్ తెలిపారు. మండలంలోని కర్కపట్లకు చెందిన గీర్మిల్ల సాయిమధు(19), సారా మహేశ్(19) గ్రామంలో గంజాయి తాగుతూ విక్రయిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం టాస్క్‌ఫోర్స్ అధికారులు, మర్కూక్ ఎస్సై దామోదర్ ఆధ్వర్యంలో దాడి చేశారు. నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుంచి 76 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మణుగూరు బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని మహమ్మద్ మోయినుద్దిన్ S/o. నూరుద్దీన్, వయస్సు:34సం||లు, వృత్తి : వ్యాపారం, నివాసం: ఇ.నెం. 9-1-131, భగత్‌సింగ్ నగర్, రామాలయం టెంపుల్, మణుగూరు మండలం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : రెవిన్యూ జిల్లా : సిద్దిపేట, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, హుస్నాబాద్, మండలం : హుస్నాబాద్, పురపాలక సంఘం హుస్నాబాద్ గ్రామము, హుస్నాబాద్ లోగల నివేశన స్థల సర్వే నెం. 1222C/1/2/1/1/1, **డాక్యుమెంట్ నెం: 3336/2024**, విస్తీర్ణము : 605 చ||గ|| అనగా 505.78 చ||మీ|| యిట్టి భూమి ఏ వార్డున, బ్లాకులో లేదు. యిట్టి భూమిలో ఏలాంటి నిర్మాణములు లేనటువంటి స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు**: సుంకరి ఓదేలు ప్లాటు, **పడమర** : 15 వెడల్పు గల రోడ్డు, **ఉత్తరము** : ఇట్టబోయిన రవి ప్లాటు, **దక్షిణము** : మేడబోయిన రాజయ్య ప్లాటు.

పలివెల గణేష్ బాబు

అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

APGVB

హెడ్ ఆఫీస్: వరంగల్ | రీజినల్ ఆఫీస్ : సిద్దిపేట

బ్రాంచి: నంగునూర్ (8196)

స్వాధీనతా ప్రకటన (లాంఛనప్రాయం)

రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, నంగునూర్ శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత: **శ్రీ రగీర్ బాల్ రాజు అలియాస్ బాలయ్య తండ్రి పెంటయ్య, సహ-రుణగ్రహీత: శ్రీ రగీర్ ప్రవీణ్ తండ్రి బాల్‌రాజు**, నివాసం: H.No.1-28, నంగునూర్ గ్రామం & మండలం-502280, సెల్ నం. 9963567980, 8897276696, **HL A/c.No. 73094729951, HL A/c.No. 73108703089, టాప్‌అప్ లోన్ A/c.No. 73169076124** వారికి **09.10.2024** తేదీగల డిమాండ్ నోటీసు మరియు **14.10.2024** తేదీగల అక్నాలెడ్జ్‌మెంట్ జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **09-10-2024 నాటికి నంగునూర్ శాఖ (8196)** బ్రాంచి **HL -73094729951 రూ. 68,441/- (అరవై ఎనిమిది వేల నాలుగు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే), HL -73108703089 రూ. 1,05,450/-** (ఒక లక్ష ఐదు వేల నాలుగు వందల యాభై రూపాయలు మాత్రమే), **టాప్‌అప్ HL -73169076124 రూ. 7,41,870/- (ఏడు లక్షల నలభై ఒక్క వేల ఎనిమిది వందల డెబ్బై రూపాయలు మాత్రమే)** + వడ్డీ, ఛార్జీలను మరియు వ్యయాలను తిరిగి చెల్లించవల్సిందిగా కోరుతున్నారు. మీరు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలగు వాటితో సహా పై సదరు మొత్తంపై కాంట్రాక్చువల్ రేట్ వంతున 09-10-2024 నుండి వర్తింపుతో భవిష్యత్ వడ్డీ కూడా చెల్లించాల్సి ఉంటుంది.

సదరు డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత రుణగ్రహీత/హామీదారులు మిగిలిన మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **17-12-2024న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **09-10-2024 నాటికి HL -73094729951 రూ. 68,441/- (అరవై ఎనిమిది వేల నాలుగు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే), HL-73108703089 రూ. 1,05,450/-** (ఒక లక్ష ఐదు వేల నాలుగు వందల యాభై రూపాయలు మాత్రమే), **టాప్‌అప్ HL -73169076124 రూ. 7,41,870/- (ఏడు లక్షల నలభై ఒక్క వేల ఎనిమిది వందల డెబ్బై రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ, చార్జీలు మరియు ఖర్చులు మొ|| వాటితో కలిపి సదరు మొత్తం కొరకు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, నంగునూర్ శాఖ** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ

ఎస్ఆర్ఓ సిద్దిపేట వద్ద రిజిస్టర్ అయిన, సిద్దిపేట జిల్లా, నంగునూర్ గ్రామం & మండలం వద్దగల సర్వే నెం.948లో మొత్తం 120 చ.గజాలు విస్తీర్ణపు భూమి గల, ప్లాట్ నెం.85, ఇంటి నెం.8-24/22 కలిగిన స్థిరాస్తి యావత్తు, **సరిహద్దులు: తూర్పు**: కొనుగోలుదారు ప్లాట్, **పడమర**: 18 అ.రోడ్, **ఉత్తరం**: ప్లాట్ నెం.84, **దక్షిణం**: ప్లాట్ నెం.86

తేది: 17.12.2024 ప్రదేశం: సిద్దిపేట | సం/- అధీకృత అధికారి, APGVB, సిద్దిపేట